# ఆసియా నీటి పక్షుల గణన కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య డిగ్రీ విద్యార్థులు




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకంవాలంటీర్లు ఆసియా నీటి పక్షుల గణన కార్యక్రమంలో పాల్గొన్నారని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. అటవీశాఖ ఆధ్వర్యంలో కోరింగవన్యప్రాణుల అభయారణ్యంపరిసర ప్రాంతాలలో జనవరి 4,5 తేదీలలో ఆసియా నీటి పక్షుల గణన కార్యక్రమం జరిగింది. ఈగణనలో ఆదిత్య డిగ్రీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఈ గణనలో అనేక రకాల వలస పక్షులను, ప్రత్యేక జాతులను చూసి నమోదు చేసుకున్నారు. జాబితాను ఫారెస్ట్ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్ ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, రీసెర్చ్ సైంటిస్ట్ మహేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, గౌరీ ప్రియ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,6 జనవరి 2025



# అందాల సీమ...కోనసీమ












### - పర్యాటక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కళలకు మూల ప్రదేశం

కోనసీమ ! మూడు వైపులా నీరు మధ్యలో గోదావరి డెల్టా ప్రాంతం ! కోనసీమ డెల్టా చుట్టూ, రెండు వైపులా గోదావరి పాయలైన వృద్ధ గోదావరి, వశిష్ట గోదావరి, గౌతమి, నీలరేవు వున్నాయి. ఒక ప్రక్క సముద్రం ఉంది, రాజమండ్రి నగరాన్ని దాటిన తరువాత గోదావరి వృద్ధ గోదావరి, వశిష్ట గోదావరి పాయలుగా చీలుతుంది. వృద్ధ గోదావరి గౌతమి, నీలరేవుగా, వశిష్ట గోదావరి వశిష్ట, వైనతేయగా చీలుతుంది. ఈ పాయలు బంగాళాఖాతం తీరంలో170 కి.మీ పొడవైన పరివాహక ప్రదేశాన్ని ఏర్పరుస్తాయి. దీనినే కోనసీమ ప్రాంతం అంటారు. కోనసీమలో అమలాపురం అతి పెద్ద పట్టణం. దీని తరువాత స్థాయిలో రావులపాలెం, కొత్తపేట, ముమ్మిడివరం, రాజోలు వున్నాయి.

**ఆంధ్రా పాలిట భూతలస్వర్గం..'కోనసీమ'!**
కోనసీమ ప్రకృతి రమణీయకతకు చాలా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ప్రధాన వృత్తి వ్యవసాయం. కోనసీమ ప్రకృతి రమణీయకతకు చాలా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ప్రధాన వృత్తి వ్యవసాయం కోనసీమ తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి పరీవాహక ప్రాంతంలోని త్రిభుజాకార ప్రదేశం. పచ్చని తివాచీ పరిచినట్లుంటే కోనసీమలో నది సంగమ ప్రదేశాలు, ఓడరేవులు,ఆహారాలు విశిష్టంగా ఆకర్షిస్తాయి. కోనసీమ నాలుగు వైపులా గోదావరి,బంగాళాఖాతాలు చుట్టుముట్టి ఉన్నాయి. కోనసీమ ప్రకృతి రమణీయకతకు చాలా ప్రసిద్ధి చెందింది. కోనసీమ పదం మూల (కోన)ప్రదేశం(సీమ)నుండివచ్చింది. కోనసీమకు సరిహద్దు లుగా ఉత్తరం వైపు గోదావరి పాయ అయిన గౌతమి, దక్షిణం బంగాళా ఖాతం, పడమర వైపున వశిష్ట అనే గోదావరి పాయ ఉన్నాయి. ఇక్కడి ప్రధాన వృత్తివ్యవసాయం. కోనసీమలో ఉన్నప్రధానప్రదేశాలు అమలా పురం,రావులపాలెం,రాజోలు,మల్కిపురం, ముమ్మిడివరం, ముక్తేశ్వరం, కొత్తపేట అంబాజీపేట. రాజమండ్రి కోనసీమకు పక్కనే పెద్ద నగరం. ఇకఆలస్యం చేయకుండా కోనసీమ అందాలు తెలుసుకొందామా ..!

**ప్రకృతి రమణీయతతో అలరారే సీమ..**రహదారుల వెంట కాలువలు, పచ్చని చెట్ల తోరణాలు, అరటి గెలలు, కొబ్బరి తోటలు,మంచుతెరలు మనోహర దృశ్యాలు, రంగవల్లులు,అంతర్వేదిలో గోదావరి సాగరసంగమంలో పడవ ప్రయాణంమరపు రాని ఒక మధురానుభవం. పచ్చనిపంటపొలాలు..ఆకాశాన్నితాకేలాపెరిగినకొబ్బరిచెట్లు... పుష్కల మైన ప్రకృతివనరులు. కనుచూపు మేరకు తనివితీరని రమణీయమైన ప్రకృతి సౌందర్యం. ఇవన్నీ కోనసీమ అందాలు. కోనసీమలో పండించని పంట ఉండదు. కోనసీమలో ముఖ్యంగా కొబ్బరి ఎక్కువ. వరి తర్వాత ఎక్కువగా అరటిని పండిస్తారు. ఇవేకాక అన్ని రకాల కూరగయలు, పూలమొక్కలు, లంక గ్రామప్రాంతాలలో విస్తారంగా పండిస్తారు.

**సంస్కృతి - సంప్రదాయాలు - పండుగలు**
కోనసీమ ప్రాంతం పురాతన ఆంధ్ర సంస్కృతీ-సాంప్రదాయాల నిలయం. ఇక్కడ ఇంకా అంతరించని కొన్ని ఆంధ్ర సాంప్రదాయాలు చూడవచ్చు. తెలుగు సంవత్సరాది ఉగాది, సంక్రాంతి కోనసీమలో అత్యంత ప్రజాదరణ పొందిన పండుగలు. ఇక్కడ గంగిరెద్ల ఆటపాటలతో, భోగి మంటలు, పిండివంటలు, వివిధ నృత్యరూపక ప్రదర్శనలు వివిధ కళారూపాలతో భారీఎత్తున నిర్వహిస్తారు. దేశవిదేశాలలో ప్రాచుర్యం పొందిన ముక్కామల జగ్గన్నతోట ప్రభలతీర్థం, కొత్తపేట ప్రభల ఉత్సావం చూపరులను కట్టిపడేస్తాయి.

**దేవాలయాలు..**కోనసీమ ప్రాంతంలో పర్యాటకులు ఎన్నో దేవాలయా లను చూడవచ్చు. వాటిలో ప్రధానమైనవి వాడపల్లి వెంకటేశ్వర స్వామి, ర్యాలీలో గల జగన్మోహిని కేశవ స్వామి గుడి, మందపల్లి శనీశ్వర స్వామి,అయినవిల్లివిగ్నేశ్వరుడు, ముక్తేశ్వరంలోని క్షణ ముక్తేశ్వరాలయం, పంచారామాల్లో - ద్రాక్షారామ,అంతర్వేది-నరసింహస్వామి, పలివెల లోని శ్రీ ఉమాకొప్పు లింగేశ్వర ఆలయం, మురమళ్ళలో గల శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామివారి గుడి. వీటితోపాటు ఇంకా అనేక స్థానికంగా ప్రసిద్ధి చెందిన దేవాలయాలు ఉన్నాయి.

**కోనసీమ వంటలు..** సాంప్రదాయ పిండివంటలతోపాటు ఆహార ప్రియుల నోరూరించే ఎన్నో వంటలు కోనసీమలో ఫేమస్. రావులపాలెం కుండ బిర్యానీకి పెట్టింది పేరు. ఆత్రేయపురం పూతరేకులు దేశవిదేశాలలో ప్రసిద్ధి చెందిన స్వీట్. ఇంకా పొట్టిక్కలు తదితర ఎన్నో నోరూరించే వంటకాలు ఇక్కడ లభిస్తాయి.

**గోదావరి అందాలు..**గోదావరి నదిపై వంతెనలు నిర్మించక ముందు ప్రజారవాణా అంతాకూడా లాంచీలు, పడవల మీదుగానే సాగిపోయేవి. ఇప్పటికీ వాటిని కొనసాగిస్తూనే ఉన్నారు. కోనసీమ పరిసర ప్రాంతాలలో గోదావరి నదిలో సుమారు 10-20 నిమిషాల లాంచీ ప్రయాణం పర్యాటకులకు గొప్ప అనుభూతిని ఇస్తుంది. ఈ ప్రాంతం సినిమా షూటింగులకు అనువైన ప్రదేశంగా పర్యాటకరంగంగా దేశవిదేశాల నుండి పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. కోనసీమ సినిమా షూటింగ్‌లకు పెట్టింది పేరు. ఇప్పటివరకు ఇక్కడ ఎన్నో టాలీవుడ్ సినిమాలు చిత్రీకరించారు. ఆర్ఎక్స్ 100 వంటి సినిమాలలో పల్లె అందాలు ఇక్కడివే. ఇక్కడే కేరళతరహా పడవపోటీలు నిర్వహిం చారు. కడియపులంకనర్సరీలు విశేషంగా ఆకట్టుకుంటాయి. కోనసీమ పర్యాటకం పర్యాటకులను ఆకర్షించటానికి ఎన్నోయాత్రలను అందిస్తు న్నది. పాపికొండలు, మారేడుమిల్లి, మంగ్రోవ్ ఫారెస్ట్ ఇక్కడి సమీప అందాలు. ఇక్కడికి వెళ్ళటానికి టూర్ ప్యాకేజీలను, వసతికై రిసార్ట్‌లు అనేకం కలవు.

**కోనసీమ చేరుకోవటం ఎలా?..** కోనసీమ చేరుకోవటానికి సమీపాన రాజమండ్రి ఎయిర్ పోర్ట్ కలదు. కోనసీమ పరిసరాల్లో రాజమండ్రి, తణుకు, కాకినాడ, కోటిపల్లి, గంగవరం, పాలకొల్లు, నరసాపూర్ రైల్వే స్టేషన్‌లు కలవు. హైదరాబాద్ నుండి కోనసీమలోని ప్రతి నగరానికి బస్సు సర్వీసులు కలవు.

### ఘనంగా మండల ఇంజనీరింగ్ ఆఫీసర్ కె.ఉమామహేశ్వర స్వామి ఉద్యోగ విరమణ కార్యక్రమం




**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ ఇంద్రపాలెంలో గత 32 సంవత్సరాలుగా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో అవిశ్రాంత సేవలందించిన మండల ఇంజనీరింగ్ ఆఫీసర్ కె.ఉమామహేశ్వర స్వామి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని రామేశ్వరం సర్పంచ్ కొటికలపూడి చినబాబు శ్రీదంపతులు అట్టహాసంగా నిర్వహించారు. ఎంతటి ఉద్యోగి అయినా పదవీ విరమణ తప్పదు అని కానీ చేసే వృత్తికి వన్నెతెచ్చి వ్యక్తిత్వంతో ఆత్మవిశ్వాసంతో అందరికీ ఆదర్శంగా నిలిచేవారికి సమాజంలో ఎప్పటికీ తగిన గౌరవం ఉంటుందని దానికి నిలువెత్తు నిదర్శనమే ఉమామహేశ్వర స్వామి అని చినబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులతో పాటు మాజీ అనపర్తి వైసీపీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డితో పాటు శ్రీనివాస్, ఉమ, ప్రముఖ అక్యుప్రెజర్ నిపుణులు శ్రీలక్ష్మీ తదిత రులు కూడా హాజరయ్యారు.

### శ్రీ స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రములు సమర్పించిన విశాఖపట్నం వాస్తవ్యులు



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవ స్థానంనకు విశాఖపట్నం వాస్తవ్యు లు శ్రీరామ్ తేజ్ దంపతులు భోగి సంక్రాంతి కనుమ పండుగకు శ్రీ స్వామి, అమ్మవారికి పట్టు వస్త్రములు దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కోట సుబ్బయ్య, అర్చకుడు సుధీర్ పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**- డిప్యూటీ కమిషనర్ చక్రధర్ రావు**



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఈనెల 13వ తేదీన భోగి రోజున కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం వద్ద జరిగే గోదా రంగనాధుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ నల్లం చకర్ధర్ రావు అన్నారు. ఆయన ఆదివారం శ్రీనివాస ప్రాంగణం పార్కింగ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణోత్సవంలో సుమారు పదివేల మంది వరకు భక్తులు పాల్గొంటారని వాటికి తగ్గ అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలాగేపదవ తారీఖున వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. శనివారంస్వామివారి ఆదాయంరూ. 4లక్షలు సమకూరింది.

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**- పురుషోత్తం పట్నం పిఠాపురం రైతులకు వరం**
**- మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్విఎస్ఎన్ వర్మ**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పురుషోత్తమ్ పట్నం ఎత్తిపోతల పథకం పిఠాపురం నియోజకవర్గ రైతులకు ఒక వరం లాంటిదని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. పురుషోత్తమ్ పట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభించి 8 సంవ త్సరాలు పూర్తవుతున్న సందర్భంగా... ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే వర్మ చిత్రపటాలకు స్థానిక రైతులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ... పిఠాపురం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ, రైతులు కలిసి చేసిన పది సంవత్సరాలు అలుపెరగని పోరాటంతోనే పురుషోత్తపట్నం చంద్రబాబు గుండెల్లో నుంచి వచ్చిందన్నారు. ఈ పోరాటంలో చంద్రబాబునాయుడు మూడు సార్లు పాల్గొన్నారని, మొదటిది బహిరంగ సభ, రెండవది పాదయాత్ర, లక్ష సంతకాల ఉద్యమంలో లక్ష సంతకం పెట్టడానికి చంద్రబాబు నాయుడు వచ్చారన్నారు. రైతులు ఆక్రందన, నీరు లేక ఎండిపోవడం, వరదలు వచ్చి మునిగిపోవడం, రైతులు నష్టపోవడం ఆయన గుండెల్లో పాతుకుపోయిందని, ముఖ్యమంత్రి అయ్యాక... పురుషోత్తపట్నం ప్రాజెక్ట్ తీసుకువచ్చారని తెలిపారు.

అదే విధంగా ఏలేరు ఫేస్ 1 ఆధునీకరణ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 75% పనులు పూర్తి చేశారని తెలిపారు. పురుషోత్తపట్నం రూ. 175 కోట్లతో ఇదే రోజున పిఠాపురంలో శంకుస్థాపన చేసి ఇక్కడ రైతాంగానికి రెండు పంటలకు నీరు వచ్చే విధంగా ఏడు నెలల్లో ప్రాజెక్ట్ ని పూర్తి చేసి రైతాంగానికి అంకితం చేయడం జరిగిందని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పురుషోత్తపట్నం ప్రాజెక్టుని పారనీయకుండా ఆప జరిగిందని, అదేవిధంగా ఏలేరు పేస్టు పనులు కూడా రద్దు చేయడం జరిగిందని విమర్శించారు.

గత ఎన్నికల్లో తాను సీటు త్యాగం చేసిన సమయంలో...ఏలేరు ఫేస్ 2 ఆధునీకరణ పనుల మరలా పున: నిర్మించాలని చంద్రబాబును కోరానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కూటం ప్రభుత్వం అధికారంలోకి రాగానే గోదావరి నీరును విడుదల చేసి పురుషోత్తపట్నం పున: ప్రారంభించారని, త్వరలోనే ఏలేరు ఫేస్ 2పనులు కూడా మొదలు పెడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్స్, మాజీ జడ్పిటిసి సభ్యులు, కౌన్సిలర్స్, నీటి సంఘాలు చైర్మన్,డీసీ చైర్మన్స్, టిసి మెంబెర్స్, కార్యకర్తలు, నాయకులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో ఆరోగ్యం.. వైద్య శిబిరంలో డా.మహొన్నత్



సామర్లకోట,మేజర్‌న్యూస్ : క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ వైద్య సలహాలు పాటించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడం సాధ్యమవుతుందని ప్రముఖ వైద్యులు, విజన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల వైద్యులు డా. ఎస్. మహొన్నత్ అన్నారు. సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో ఆదివారం గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత బిపి, షుగర్, నేత్ర పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిర ప్రారంభంలో ప్రముఖ షుగర్, సాధారణ వైద్య నిపుణులు డా.ఎస్ మహొన్నత్, ప్రముఖ నేత్ర వైద్యులు డా.ఎన్ మాధురిలు మాట్లాడుతూ మన ఆరోగ్యాన్ని కాపాడుకునే చిట్కా మన చేతుల్లోనే ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మన జీవితాల్లో ఎదురవుతున్న అధిక వత్తిడి, ఆహార అలవాట్లలో మార్పుల కారణంగా బలహీనతలు ఎదురావుతున్నాయన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చెయ్యడం ద్వారా మానసిక వత్తిడి తగ్గి, ఆహార నియమాలు పాటించడం ద్వారా బలహీనతలను జయించ గలుగుతా మన్నారు. అలాగే బిపి, షుగర్ వ్యాదులు వస్తే ప్రధానంగా భయాన్ని వీడి వైద్యుల సూచనలు పాటిస్తూ, శారీరక వ్యాయామం అలవాటు చేసుకుంటే ఎక్కువ కాలం ఆరోగ్యంగా జీవించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించగా 2 వందల మంది ప్రజలు పాల్గొని బిపి, షుగర్, నేత్ర సమస్యలపై వైద్య పరీక్షలు పొందారు. ఇలా ఉండగా ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి సైఫుల్లా, కార్యదర్శి విప్పర్తి కొండలరావు, నాయకులు వారిష్ లను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ శిబిరంలో వాకర్ అసోసియేషన్ నాయకులు ఊభా జాన్ కెనడి, నక్కా శ్రీనివాసు, గుండు శంకర్రావు, లింగం శివ ప్రసాద్, గోలి సత్తిరాజు, పిట్టా జానకి రామారావు, తామస్ గాబ్రియేల్, సత్యానందం, ఎండి ప్రసాద్, పోలిపల్లి సూర్య భగవాన్, పాలిక చంటిబాబు, వసంతుల ప్రసాద్, ఆర్టిసి మురళి, కుంచె శ్రీను, సింగంపల్లి శ్రీనివాస్ చిట్టిబాబు,పాలికి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆధార్ నమోదు కానీ సుమారు 17 వేల మంది 0-6 ఏళ్ళ లోపు చిన్నారులు

**– దశలవారీగా 84 బృందాలు 4 ఫేజ్‌లలో తమ విధులను క్షేత్ర స్థాయిలో నిర్వర్తిస్తాయి**
**–పేరు, పుట్టిన తేదీ సర్టిఫికేట్‌తో ఆధారంగా ఆధార్ నమోదు ప్రక్రియ –కలెక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా 0-6 ఏళ్ళ మధ్య ఉన్న పిల్లలకి ఆధార్ నమోదు కార్యక్రమానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. జిల్లాలో సుమారు 17 వేల మంది 0-6 మధ్య పిల్లలు వివిధ కారణాలు వల్ల ఆధార్ సంఖ్య లేని వారు ఉండే అవకాశం ఉందని అంచనా కు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జనవరి 6 వ తేదీ నుంచి 10 వ తేది వరకు 0-6 మధ్య వయస్సు ఉన్న పిల్లలకు స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈమేరకు మండల అభివృద్ధి అధికారులు , క్షేత్ర స్థాయిలో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందు కు సంబంధించిన గ్రామ వార్డు సచివాలయాలు వారీగా అంగ న్వాడిలవివరాలతోకూడి రూట్ మ్యాప్ ఇవ్వడం జరిగిందన్నారు.

**-పేరుతో కూడిన "పుట్టిన తేదీ సర్టిఫికేట్"..** ఆధార్ నమోదు సమయంలో చిన్నారుల జన్మ ధ్రువీకరణ పత్రం పేరుతో కూడినది తీసుకొని, తండ్రి లేదా తండ్రి ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తో నమోదు చేసే సిబ్బంది ని కలిసి ఎన్రోల్ చేసుకోవలసి ఉంటుందన్నారు. ఈ ఆధార్ నమోదు కార్యక్రమంలో వార్డ్ ఎడ్యుకేషన్ మరియు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు మరియు డిజిటల్ అసిస్టెంట్ ఆయా సచివలయాల పరిధిలో విధులను నిర్వర్తించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆ ఆధార్ క్యాంపులు జరుగు తున్నప్పుడు వారికి ఇతరత్రా ఏ విధమయిన పనులు గానీ,సర్వేలు అప్పగించరాదన్నారు . ప్రత్యేక ఆధార్ కేంద్రాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆధార్ సంబంధిత ఉద్యోగులకి, సిబ్బంది కి ఎటువంటి సెలవలు మంజూరు చేయరాదని క్షేత్ర స్థాయి అధికారులకు కలెక్టరు స్పష్టం చేశారు. తొలిదశలో 84 బృందాలు 6 వ తేది నుంచి 10 వ తేదీ వరకూ క్షేత్ర స్థాయిలో మునిసిపల్ లేదా మండల పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు సమీపంలో ఉన్న సచివాలయాలలో సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఏరోజు ఎక్కడ ఉంటారో మండలం కేంద్రంలోని కార్యాలయాల్లో, సచివాలయంలో నోటీసు బోర్డ్ లో ప్రదర్శించడం తో అంగన్వాడీ, గ్రామ వార్డు సిబ్బంది ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆధార్ సంఖ్య ఆధారంగానే సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న దృష్ట్యా ఈ మేరకు స్వచ్ఛందంగా ఆధార్ సంఖ్య పొందాలని సూచించారు. పిల్లలకి పేరు తప్పనిసరిగా ఉండాలనీ లేని సంబంధిత అధికారులను సంప్రదించి పుట్టిన తేదీ సర్టిఫికేట్‌లో పేరును చేర్చి ఆధార్ కార్డు పొందాల్సి ఉంటుందన్నారు. రాజమండ్రి అర్బన్ (11), రాజమహేంద్రవరం (7) రూరల్, రాజానగరం (7), కోరుకొండ (5), గోకవరం (4) ,సీతానగరం (2) , కడియం (4) , నల్లజెర్ల (5) , దేవరపల్లి (3) , బిక్కవోలు (5) , చాగల్లు (5) , తాళ్లపూడి (4) , అనపర్తి (4) , నిడదవోలు అర్బన్ (3) , నిడదవోలు రూరల్ (1) , గోపాలపురం (4) , ఉండ్రాజవరం (1) , రంగంపేట (2) , పెరవలి (4) కొవ్వూరు (అర్బన్) 1,కొవ్వూరు రూరల్ (1)

## అనాధ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలి

**- జిల్లా మూడవ అదనపు జడ్జి కమలాదేవి**



**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** కాకినాడ గ్రామీణ మండలం వలసపాకల గ్రామం గల జీవనస్ఫూర్తి చిల్డ్రన్ హోమ్‌ను ఆదివారం జిల్లా మూడవ అదనపు జడ్జికమలాదేవి నేతృత్వంలో న్యాయ మూర్తుల బృందం సందర్శించారు. చిల్డ్రన్ హోమ్‌లో ఉన్న చిన్నారులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని పండ్లు, కేక్ లను పంపిణి చేశారు. అదేవిధంగా ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు చిల్డ్రన్ హోమ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా మూడవ అదనపు జడ్జ్ కమలాదేవి మాట్లాడుతూ అనాధ పిల్లలను ఆదుకోవాలనే సదుద్దేశంతో 16మంది న్యాయ మూర్తులతో కలిసి వాకలపూడి వద్ద ఉన్న జీవన్ స్ఫూర్తి చిల్డ్రన్ హోమ్ ను సందర్శించడం జరిగిందన్నారు. నూతన సంవత్సరంలో తల్లిదండ్రులు ఎవరూ లేని అనాధ పిల్లల అవసరాలను, సమస్యలను తెలుసుకుని వారికి సహాయపడటం చాలా సంతృప్తినిచ్చిందన్నారు. అనాధ పిల్లల అవసరాలను గుర్తించి సరైన తోడ్పటును అందించడం ద్వారా భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు వెళ్లేందుకు గొప్ప అవకాశం కలుగుతుందని ఆమె తెలిపారు.

మానవసేవే మాధవసేవగా భావించి పండుగల సందర్భాల్లో విందులు, వినోదాలు నిర్వహించుకుంటూ ధనాన్ని ఎక్కువగా వృధా చేయకుండా అవసరతలో ఉన్న అనాధ పిల్లలకు అండగా నిలిచి వారి జీవితాలతో వెలుగులు నింపేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని ఈ సందర్భంగా జిల్లా మూడవ అదనపు జడ్జి కమలాదేవి కోరారు. జిల్లాకు చెందిన 16 మంది న్యాయమూర్తులు తమ చిల్డ్రన్ హోమ్ ను సందర్శించి, వారికి అవసరమైన నిత్యవసరకులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని జీవన్ స్ఫూర్తి చిల్డ్రన్ హోమ్ ప్రతినిధి సత్యవేణి న్యాయమూర్తుల బృందానికి ప్రత్యేకత ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రయాణ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్.విద్యాసాగర్ అన్నారు. ఆదివారం ఆత్రేయపురం రేవు సెంటర్‌లో ఎస్సై ఎస్ రాము తో కలిసి రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనదారులకు భద్రత నియమాలను గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకమని ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథోత్సవం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ఆదివారం శ్రీ స్వామివారి రథోత్సవసేవ అత్యంత వైభవంగా జరిగింది. వచ్చిన భక్తులు రథోత్సవసేవలో పాల్గొనేందుకు టికెట్లు తీసుకుని శ్రీ స్వామి వారి రథోత్సవ సేవ పాల్గొన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి తూర్పు రాజగోపురం చుట్టూ ప్రదక్షిణలో కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. రథోత్సవ సేవలో వేద పండితులు, ఆలయ అర్చకులు, దేవస్థానం ఈఓ వీర్ల సుబ్బారావు దంపతులు ఈ రథ సేవలో పాల్గొన్నారు. ఈ సేవలో ఏఈఓ దామోర్ల కృష్ణారావు, సూపర్డెంట్ ఐవి రామారావు, దేవస్థానం సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదమ్ములు ఇద్దరూ కలిసి ఇసుకను దోచేస్తున్నారు

**– మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి**
**– ఊబలంక, పొడగట్లపల్లి రాంప్‌లలో రాత్రివేళ అక్రమ రవాణా**

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నికల ప్రచార సమయం లో ఇదే జొన్నాడ సక్రమమైన ఇసుక గుట్టపై సెల్ఫీ తీసుకున్నారు, ఇప్పుడు కూడా వచ్చి అక్రమమైన ఇసుక నిల్వల గుట్టపై సెల్ఫీ తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి డిమాండ్ చేసారు. జట్టు పేరుతో వసూలు చేసేది రూ.600 అని, లేబర్‌లకు ఇచ్చేది అందులో రూ.300 మాత్రమే అని దయచేసి శ్రామికుల కడుపు కొట్టొద్దన్నారు.

ఆదివారం ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో మోహన్ రెడ్డి ఆఫీస్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఇసుక మాఫియాపై ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో ఉచిత ఇసుక పేరు చెప్పి దోచేస్తున్నారని, ఒక పేపర్‌లో నిన్న "జొన్నాడలో ఇసుక లూటీ" అనే కథనంతో ప్రచురించబడిందని పేపర్‌ను చూపించారు. కూటమి ప్రభుత్వం నాయకులు ఎమ్మెల్యే సత్యానందరావు ప్రోత్సాహంతో పగలంతా డంపింగ్ చేసి ఆ ఇసుకను రాత్రంతా లిఫ్టింగ్ చేసి ఆయన సుమారుగా రోజుకు 40 లక్షల వరకు సంపాదిస్తున్నారని ఆరోపించారు. అది నేను చెప్పడం లేదని, సాక్షాత్తు ఒక ఛానల్లో కథనం కూడా వచ్చినట్టు ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు చెప్పేది ఒకటి చేసేది ఒకటని, ఒకవైపున ఇసుక దోపిడీని అరికడదాం అని చెప్పి రెండువైపున ఈ ప్రజలను దోచుకుతినండి అని చెప్పి ఎమ్మెల్యేలను ప్రోత్సహిస్తున్నారు, ఇకనైనా చంద్రబాబు నిద్ర లేచి ఈ అవినీతి పాలనను అరికట్టాలి అని డిమాండ్ చేశారు. అనంతరం ఇసుక గుట్టల దగ్గరికి నాయకులు, కార్యకర్తలతో సహా వెళ్లి నిల్వచేసిన ఇసుక గుట్టపై నుంచుని చంద్రబాబు ఇకనైనా నిద్రలేవాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి లు తోరాటి లక్ష్మణరావు, మార్గాని గంగాధర్, రావులపాలెం, ఆత్రేయపురం జెడ్‌పిటిసి లు కుడుపూడి శ్రీనివాస్, బోనం సాయిబాబా, ఆముదా మాజీ ఛైర్మెన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, కప్పల శ్రీధర్, నాగమోహన్ రెడ్డి, ముసునూరి వెంకటేశ్వరావు, సబ్బితి మోహన్ రావు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.





**మైన్స్ విజిలెన్సు అధికారులు తనిఖీలు**

జొన్నాడలో ఇసుక అక్రమాల జోరుకు మైన్స్ అండ్ విజిలెన్స్ శాఖ అడ్డుకట్ట వేసింది. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్థానిక ఇసుక ర్యాంపులో అనధికారికంగా ప్రభుత్వ పనుల పేరిట ఇష్టానుసారం ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నాయని పిర్యాదులు వెల్లువెత్తడంతో ఎట్టకేలకు జిల్లా యంత్రాంగం స్పందించింది. ఉచిత ఇసుక విధానం దుర్వినియోగం అవుతుందని గ్రహించింది. దీంతో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశాల మేరకు మైన్స్ పీడీ ఎల్.వంశీధర్‌రెడ్డి నేతృత్వంలో మైన్స్ అధికారులు సీ సుజాత, ఎండీ రెహమాన్ ఆలీ తదితరులు శనివారం స్థానిక ఇసుక ర్యాంపులో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అధికారుల రాకను ముందుగానే గ్రహించిన కూటమి నేతలు ఇసుక ర్యాంపును మూసివేశారు. దీంతో మైన్స్ అధికారులు ఇసుక త్రవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. పరిమితికి మించి లోతుగా ఇసుకను నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా త్రవ్విన విధానాన్ని, అనధికారికంగా నిల్వ చేస్తున్న విధానాన్ని గుర్తించి విస్మయం చెందారు. ఈమేరకు స్థానిక రెవెన్యూ అధికారుల నుంచి సమాచారాన్ని సేకరించి వివరాలను నమోదు చేసుకున్నారు.

**ఇసుక గుట్టలు సీజ్...** జొన్నాడ ఏటిగట్టు దిగువన కాటా వద్ద అనధికారికంగా నిల్వ ఉంచిన ఇసుక గుట్టలను మైన్స్ అధికారులు సీజ్ చేశారు. ఇసుక నిల్వలకు ఏవిధమైన రశీదులు లేనందున, తదుపరి ఆదేశాలు వెలువడే వరకూ ఇసుక గుట్టలను యధాస్థానంలో ఉంచాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం.రావాయమ్మ, వీఆర్‌ఓలును ఆదేశించారు. అక్రమ త్రవ్వకాలపై మైన్స్ ఆర్ఐ సుజాతను వివరణ కోరగా ఇసుక అక్రమ త్రవ్వకాలు జరగడం వాస్తవమేనన్నారు. తనిఖీలు నిర్వహించేందుకు వచ్చిన సమయంలో ఇసుక త్రవ్వకాలు జరగడం లేనందువల్ల అక్కడ జరిగిన కార్యకలపాలపై వివరాలను నమోదు చేసుకుని రూపొందించిన నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నామన్నారు. **అర్ధరాత్రి వేళ ఊబలంక రాంప్‌లో అక్రమ ఇసుక తవ్వకాలు** ..రావులపాలెం మండలపరిదిలో ఉబలంక ఇసుక ర్యాంప్ వద్ద రాత్రి సమయంలో మార్కెట్ లారీ లలో అక్రమ ఇసుక రవాణా యద్దేచ్ఛగా సాగిస్తున్నారు. రాత్రి సమయంలో యదేచ్ఛగా ర్యాంప్‌లో మిషన్‌లతో లారీలు లోడింగ్ చేసి డంప్ చేస్తున్న వైనం వెలుగుచూసింది. ఇసుక పాలసీ విధానంలో ర్యాంప్ నుండి ట్రాక్టర్లతో లోడ్ చేసి డంపింగ్ పాయింట్‌కు తరలించి ఉదయం 6గంటలనుండి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుకను బుక్ చేసుకున్నవారికి బిల్లుల ద్వారా తరలించే విధానం అమలులో ఉండగా, ఈ విధానానికి విరుద్ధంగా రాత్రి సమయాలలో యదేచ్ఛగా వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి 200 ప్రొక్లయిన్ మిషన్‌లతో లోడింగ్ చేసి ఇసుకను 6 యూనిట్ల లారీ లోడింగ్ ఖర్చు కింద 8 వేల నుండి పది వేల రూపాయలకు, అలాగే వైజాగ్, విజయవాడ మార్కెట్ లారీ పదిహేను వేల నుండి ఇరవై వేల రూపాయలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు.

## విజయవాడ హైందవ శంఖారావంకు భారీగా జనం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** మండలం ఎర్రవరం గ్రామం నుంచి ఈరోజు విజయవాడలో జరిగే హైందవ శంఖారావం సభకు హైందవ సైన్యం ఉదయం 5 గంటలకు వాహనాలలో బయలుదేరి వెళ్ళడం జరిగింది. వాహన ప్రముఖ్ కానూరు లచ్చబాబు , సంఘ్ మండల అధ్యక్షులు ఏనుగు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 500 మంది జై శ్రీరామ్ నినాదాలతో ర్యాలీ గా వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్,తోట వీర మహేశ్వరరావు,తోట రాఘవరావు, శ్రీ చిద్గగనానంద గీత ఆశ్రమం పీఠాధిపతి శ్రీ మహేష్ స్వామి, కురాకుల రాజా, పల్లా సుధాకర్ తదితరులు నాయకత్వం వహించారు.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

**– ఆర్డీఓ శ్రీరమణి**



పెద్దాపురం రూరల్, **మేజర్‌న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

## ఈ నెల 24, 25, 26 తేదిలలో నాటక పరిషత్

– కరపత్రం ఆవిష్కరించిన ఎస్సై మౌనిక




పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఈ నెల 24, 25, 26 తేదిలలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక పోటీలు పెద్దాపురం మండలం చంద్రమాంపల్లి (దివిలి)లో స్నేహ ఆర్ట్స్ నాటక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వాటిని జయప్రదం చేయాలని, స్నేహ ఆర్ట్స్ నాటక పరిషత్ అధ్యక్షులు గొందేశి రాజా తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం పెద్దాపురం ఎస్సై వి.మౌనిక చేతుల మీదుగా నాటక పరిషత్ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మౌనిక మాట్లాడుతూ నాటకాల ద్వారా మానవ సంబంధాలు మెరుగుపరచడానికి దోహదపడతాయని తెలిపారు. ఇలాంటి నాటక పరిషత్‌ను ప్రొత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేదారి నాగు, మంతెన సత్తిబాబు, దేవాడ పాపేశ్వరరావు, పాలాని సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ మరిడమ్మ అమ్మవారి సంక్రాంతి గరగలు కార్యక్రమం



పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసయున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు 6వ తేది ఉదయం 8.40 ని.లకు అమ్మవారి పుట్టిల్లు సామర్లకోట సంక్రాంతి పండుగకు ముందుగా వెళ్ళు అచారం ప్రకారం ముహూర్తం పెట్టుటచే ఆసాదులు, వేదపండితులు, సిబ్బంది సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మాజీ, అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు పాల్గొని తిలకించి, అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు తెలియజేశారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం

– పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆదివారం అన్నప్రసాద వితరణ దాతలు కొత్త విశ్వజిత్(పెద్దాపురం) వారి సహకారంతో నిర్వహించినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏకేపీఎం పాఠశాలలో "వేదిక" నిర్మించిన పూర్వ విద్యార్థులు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆ విద్యార్థులంతా... అదే పాఠశాలలో పదో తరగతి చదివారు. తాము చదివిన పాఠశాలకు ఏదైనా బహుకరించాలనే సంకల్పంతో ఆలోచించారు. తాము బహుకరించినది పాఠశాలకు చిరస్థాయిగా, అందరికీ ఉపయోగకరమైనదిగా ఉండాలని భావించారు. రూ.2 లక్షల రూపాయలు పైగా సమీకరించి అందరికీ ఉపయోగపడే విధంగా ఒక వేదికను (స్టేజీ)ని నిర్మించారు. ఆ వేదికను తమకు పాఠాలు చెప్పిన తమ గురువు గారి చేత ప్రారంభింపజేశారు. ఈ అపూర్వ ఘట్టానికి పిఠాపురంలోని ఆంధ్ర కేసరి ప్రకాశం మున్సిపల్ ఉన్నత పాఠశాల వేదిక అయింది. ఇదే పాఠశాలలో 1978 – 79వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు అందరూ కలిసి వారు చదువు కొన్న పాఠశాలకు ఒక స్టేజ్ ని రెండు లక్షలకు పైగా ఖర్చుతో నిర్మించి వారి గురువుగారైన కృష్ణమూర్తి మాస్టారు చేత ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాస్టారును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో... ఆనాటి ఎస్ పి ఎల్ అయిన కామరాజు, సూరారెడ్డి, యాతం గంగారావు , చిక్కాల, బచ్చుల సంజీవ్, బాదం శ్రీను, డాక్టర్ రవి, చిట్టిబాబు, చందనాల, శ్రీధర్, కర్రి మరియు ఆనాటి పూర్వ విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

## జనవరి 6వ తేదీ "నల్లజర్ల మండల పిజిఆర్ఎస్" కు హజరు కానున్న కలెక్టరు పి ప్రశాంతి

**– యధాతథంగా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులు హజరు కావాలి..కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా తాను నల్లజర్ల మండలం ఎమ్‌పిడివో కార్యాలయం నుంచి హజరు కానున్నట్లు , అదే సమయంలో జిల్లా స్థాయి అధికారులు అందరూ సోమవారం యధావిధిగా కలక్టరేట్ నుంచే హజరు కావాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.

రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లాస్థాయి అధికారులు తప్పని సరిగా హాజరుకావాలని, ప్రజలనుంచి అర్జీలను స్వీకరించాలన్నారు. డివిజన్ మండల స్థాయి అధికారులు ఆయా ప్రధాన కేంద్రం నుంచి హజరు కావాలని ఆదేశించారు.ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వ్యయ ప్రయాసలకోర్చి ప్రజలు మండల కేంద్రంలో పరిష్కారం అయ్యే వాటి పరిష్కారం కోసం జిల్లా కలక్టరేట్‌కు రావడం జరుగుతోందని, అదే సమయంలో మండల కేంద్రంలో తక్కువ అర్జీలను స్వీకరించడం గమనించడం జరిగిందన్నారు. ఈక్రమంలో తొలిసారిగా నల్లజర్ల మండలం పిజి ఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులు ఆయా ప్రధాన కేంద్రం నుంచి ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు సోమవారం ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్‌లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ, మునిసిపల్, మండల స్థాయి త ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో ఫిర్యాదులు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. మండల స్థాయి అధికారులు అందరూ మండల ప్రధాన కేంద్రం లో ఒకే చోట హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు. ఇకపై ప్రజలు వారి సమస్యలను స్థానికంగా ఉండే అధికారుల సమక్షంలో పరిష్కారం కోసం సంప్రదించాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

## కాకినాడ జిజిహెచ్‌లో ఎసిటాబులుం ఫ్రాక్చర్ ఫిక్సియేషన్ వర్క్ షాప్




కాకినాడ, మేజర్ న్యూస్ : వైద్య శాస్త్రంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి పేదలకు ఉన్నత మైన, అరుదైన శస్త్ర చికిత్సలు అందించి నడిచేందుకు అవకాశం లేని రోగుల ఎటువంటి ఊతం లేకుండా తమకాళ్లపై తాము నిలబడే విధంగా చేయాలనే సంకల్పంతో కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రి విభాగాధిపతి డాక్టర్ ఎమ్.పి.ఆర్. విఠల్ చేపట్టిన అనేక అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతమై ఎందరో రోగుల జీవితాల్లో ఆత్మస్థయిర్యం నింపారు. తాజాగా మానవ శరీరంలో సహజ సిద్ధంగా నిర్మిత మైన ఎముకలు అమరికలో ఏర్పడిన లోపాలను ఆర్థిఫిషియల్ సర్జికల్స్‌తో సరిదిద్దేందుకు గాను ఎసిటాబులుం ఫ్రాక్చర్ ఫిక్సియేషన్ వర్క్ షాప్ ను నిర్వహించి ఔత్సాహిక వైద్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి సూచనతో చేపట్టిన ఈ ఒక్క రోజు సెమినార్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటేండెంట్ డాక్టర్ శ్రీనివాసన్, రంగరాయ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించ్చారు. కిలక విభాగమైన ఎసిటాబుల్ శస్త్ర చికిత్స విధానం ద్వారా విరిగిన ఎముక తిరిగి చలనం తేవడానికి ప్రధాన పాత్ర పోషిస్తుందని శస్త్ర చికిత్స నిపుణులు తమ సందేశంలో తెలిపారు. ఈ ఆధునిక శస్త్ర చికిత్స ద్వారా లభించిన పురోగతి, ఆధునిక పద్ధతులు సాంకేతిక అంశాలపై వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వైద్య నిపుణులు జిజిహెచ్ ఆర్థో పెడిక్ ప్రొఫెసర్లు డాక్టర్ ముఖర్జీ, పార్ధశారధిల సమక్షంలో అవగాహనా కల్పించ్చారు. ఈ సమీనార్‌లో ఆర్థోపెడిక్ ఆపరేషన్ ధీయెటర్లో జరుగుతున్న శస్త్ర చికిత్సను డాక్టర్ సందీప్ పర్యవేక్షణలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఏసిటాభ్యులం శస్త్ర చికిత్స పద్ధతులపై అవగాహనా కలిపించారు. కృత్రిమ ఎముకల మీద పీజీ వైద్యులకు సినియర్ ఆర్థో పెడిక్ వైద్యుల ఆధ్వర్యంలో హేండ్స్ ఆన్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ వై.నాగేశ్వారరావు, డాక్టర్ ఎస్.జగన్మోహన్ రావు, డాక్టర్ బి.ఎస్.ఎస్.వెంకటేశ్వర్లు, రేడియాలాజిస్ట్ డాక్టర్ కె.వేంకట రమణ, డాక్టర్ ఎమ్.జె.నాయుడు, డాక్టర్ ఎమ్.ఆదిత్య కృష్ణ, డాక్టర్ అశోక్ రాజ, జిజి హెచ్ అనస్తీసీయా విభాగాధిపతి వైద్యులు డాక్టర్ విష్ణువర్ధన్, సిబ్బంది, ఆపరేషన్ ధీయేటర్ నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం

**– జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈ నెల 06న కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## మద్యం అమ్మకాలు, సినిమాధరలు పెంపు అనర్ధదాయకం

**– మణికంఠ చరణ్ కుటుంబాలను ఆదుకోవాలి – పౌరసంక్షేమ సంఘం**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** మద్యం వ్యసనాన్ని ఆసరాగా చేసుకుని నూతన సంవత్సరంలో అర్ధరాత్రి వేళలు దాటేవరకు మద్యం అమ్మకాలకు అనుమతించడం, సినీనటుల అభిమానాన్ని ఆసరాగా చేసుకుని బెనిఫిట్ షోల పేరిట జిఎస్‌టి ఆదాయం కోసం అధిక ధరలకు అవకాశాలు ఇవ్వడం వంటి పరిణామాలు యువకుల జీవితాలను పేదకుటుంబాల ఆర్థిక పరిస్థితిని నాశనం చేస్తున్నాయని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ప్రయివేటు మద్యం దుకాణాల వద్ద సెల్ఫ్ సర్వీస్ తంతుగా ఎవరికి వారు ఓపెన్ గా గ్లాసుల్లో పంచుకుని పబ్లిక్‌గా త్రాగేందుకు ప్రభుత్వం అనుమతించడం వలన యువకులు వీటి ప్రభావానికి లోనవుతున్న దుస్థితి వుందన్నారు. మద్యం దుకాణాల వద్ద మద్యం సేవించే క్రియలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పండుగల సందర్భంగా సినీ నటుల అభిమానాన్ని ఆసరాగా చేసుకుని బెనిఫిట్ షో పేరిట ఇతరత్రా టికెట్ ధరలు పెంచడం అదనంగా ప్రతి రూపాయికి 18పైసల జిఎస్‌టి ఆదాయం ప్రభుత్వానికి వస్తుందని రుద్దుతున్న తీరు వలన పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబాల్లోని అభిమానులు అధిక ధరలకు టిక్కెట్ కొనుక్కోవడానికి తల్లిదండ్రులను వేధించి డబ్బులు పట్టుకుపోతున్న దుస్థితి ఏర్పడుతున్నదన్నారు. పండుగల కోసం కొత్త బట్టలు కొనుక్కోమని తల్లిదండ్రులు అప్పులు చేసి ఇస్తుంటే వాటిని అధికధరల టిక్కెట్ పాల్జేస్తున్న దుస్థితి వుందన్నారు. డిమాండ్ ఉన్నంత మాత్రాన రైల్వే ఆర్‌టిసి టిక్కెట్ ధర పెంచడం లేదని, సినిమా టిక్కెట్స్ ధర మాత్రం దారుణంగా వుంటున్నదని పేర్కొన్నారు. దేశంలో జిఎస్‌టి ఆదాయం ఈ ఏడాది అదనంగా 8శాతం గణనీయంగా పెరగగా తెలంగాణా జిఎస్‌టి ఆదాయం గత ఏడాది కంటే 10శాతం పెరగగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం గత ఏడాది కంటే 6శాతం తగ్గిపోయిందని ఇందుకు కారణం ఎపిలో కొనుగోలు శక్తి తగ్గిపోయిందని అందుచేతనే జిఎస్‌టి ఆదాయం పడిపోయిందన్నారు. కేవలం మద్యం మీద ఒక్క రాత్రి చేపట్టిన 200 కోట్ల అమ్మకాలు వ్యసనాలను పెంచిపోషిస్తున్న తీరుకు నిదర్శనంగా ఉన్నాయన్నారు. యువత జీవితాలతో చెలగాటం తగదని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు.

**మణికంఠ, చరణ్ కుటుంబాలను ఆదుకోవాలి ..**రాజమహేంద్రవరంలో శనివారం రాత్రి జరిగిన గేమ్ చేంజర్ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తూ రాత్రి వేళ మార్గమధ్యంలో సీతానగరం ఫాక్టరీ వద్ద ఐసర్ వ్యాన్ ఢీకొని ప్రాణాలు కోల్పోయిన కాకినాడకు చెందిన ఇరువురు యువకులు అరవపల్లి మణికంఠ, తోకాడ చరణ్ మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు అత్యంత పేదరికంలో వారికి ఏకైక కుమారులుగా వున్నారని వారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం చేయాలని, గేమ్ చేంజర్ సినిమా యూనిట్ ఆ కుటుంబాలను ఆదుకోవాలని పౌర సంక్షేమ సంఘం కోరింది.

## తూర్పుగోదావరి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శిగా సొంగారాజు




పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పెరవలి వీఆర్వో సొంగారాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనవరి 5వ తేదీ ఆదివారం తూర్పుగోదావరి జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం సర్వసభ్య సమావేశం రాజమండ్రి గ్రామ కచేరి నందు జరిగినది. ఈ సమావేశానికి భూపతి రాజు రవీందర్ రాజు రాష్ట్ర అధ్యక్షులు గ్రామ రెవెన్యూ సంఘం ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉన్నారు. వారి సమక్షంలో జిల్లాలో ఖాళీగా ఉన్న జిల్లాఅధ్యక్ష పదవిని ఎన్నుకోవడం జరిగింది.టి శ్రీనివాసరావు రాజానగరం మండలం వెలుగుబండ వీఆర్వో ని అధ్యక్షులుగాను మరియు సొంగారాజు పెరవలి మండలం పెరవలి వీఆర్వో ని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రెండు డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు మరియు స్టేట్ ఈసీ మెంబర్లు అన్ని మండలా ల అధ్యక్ష కార్యదర్శులు వీఆర్వోలు హాజరవడం జరిగినది.

## ఎక్సైజ్ దాడులలో 1600 లీ. బెల్లపు ఊట ధ్వంసం



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో ఆదివారం పెద్దాపురం సర్కిల్ పరిధిలోని గండేపల్లి మండలంలోని మురారి గ్రామ పరిధి ఫారెస్టు ఏరియాలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 1600 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణ డీలర్ల నియామకం కొరకు దరఖాస్తుల స్వీకరణ

**– మండలంలో ఆరు షాపులకు దరఖాస్తులు స్వీకరణ**
**– తాసిల్దార్ డి.అచ్యుతకుమారి**

**పెరవలి,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యత ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణం యొక్క డీలరు రాజీనామా లేక మరణం కారణంగా ఏర్పడిన ఖాళీలను మరియు రేషన్ కార్డులు సర్దుబాట్లు వల్ల కొత్తగా ఏర్పాటు ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయట కొరకు అర్హులైన ఆసక్తి గల నిరుద్యోగ అభ్యర్థుల నుండి నేరుగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పెరవలి తహసిల్దార్ డి అచ్యుతకుమారి అన్నారు. జనవరి 5వ తేదీ ఆదివారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ పెరవలి మండలానికి సంబంధించి 6 చౌక ధరల దుకాణాలు ఖాళీగా గుర్తింపబడినవి అన్నారు. అవి ఖండవల్లి శివారు లంకమాలపల్లి చౌక ధరల దుకాణానికి ఓసి అభ్యర్థి అప్లై చేసుకోవచ్చు అని, ముత్యాల వారి పాలెం చౌకదారుల దుకాణానికి బీసీ ఏ ఉమెన్ దరఖాస్తు చేసుకోవచ్చని, కడింపాడు గ్రామ చౌకధరలు దుకాణానికి ఎస్టీ వుమెన్ దరఖాస్తు చేసుకోవచ్చని, పెరవలి చౌకదరల దుకాణానికి బీసీ బి ఉమెన్ దరఖాస్తు చేసుకోవచ్చని, పెరవలి టు చౌకదరల దుకాణానికి ఓసి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ముక్కామల చౌక ధరల దుకాణానికి ఎస్సీ ఉమెన్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ%శీ% వారిచే జారీ చేయబడిన ఉత్తర్వులు ప్రకారం డీలర్ల నియామకం జరుపబడుతుందని దరఖాస్తుదారుడు దరఖాస్తు చేయుటకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత కలిగి ఉండాలని అన్నారు. ఇంటర్మీడియట్ పాస్ అయిన 1అభ్యర్థులు లేకపోయినట్లయితే ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన అభ్యర్థులకు అవకాశం కల్పించబడుతుంది అన్నారు. అభ్యర్థులు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్నను కనీస విద్యార్హతలు గానే పరిగణింపబడుదురు అన్నారు. దరఖాస్తుదారు దరఖాస్తు దాఖలు చేసే తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తయి 40



సంవత్సరాలు లోపు వయస్సు కలవారై ఉండవలెను అన్నారు. దరఖాస్తుదారు ఏ గ్రామ దుకాణమునకు దరఖాస్తు చేసుకున్నారో అదే గ్రామ పంచాయతీ పరిధిలో నివాసి ఉండవలెను అన్నారు. సదర అభ్యర్థులు ఓటర్ గుర్తింపు కార్డు రేషన్ కార్డుతో పాటు సంబంధిత తాసిల్దార్ వారి నుండి నివాస ధ్రువ పత్రము డోర్ నెంబర్‌తో తీసుకుని దరఖాస్తుకు జతపరిచి దాఖలు పరచవలెను అన్నారు. దరఖా స్తుదారు దివ్యంగ అభ్యర్థులైన వారు సదరు మండల పరిధిలోని నివాసం ఉండవచ్చు అన్నారు. తదుపరివారు ఎంపికైన తర్వాత అదే గ్రామ పరిధిలో నివాసం ఉండవలెను అన్నారు. ఒకవేళ దరఖాస్తుదారు ఎస్సీ మరియు ఎస్టీ అభ్యర్థులయినచో వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ ఉత్తర్వులు 2018 లోని గైడ్లైన్ 7.7 ప్రకారం సదరు మండల పరిధిలోని నివాసం ఉండవచ్చు తదుపరి వారి ఎంపికైన తర్వాత ఎంపికైన గ్రామ దుకాణ పరిధిలో నివాసం ఉండవలెను అన్నారు. ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన లేదా నామినేట్ అయిన ప్రజాప్రతినిధులు అనర్హులని దరఖాస్తుదారు పై ఎటువంటి సివిల్ లేదా క్రిమినల్ చర్యలు నమోదు కాబటి ఉండరాదు మరియు సివిల్ క్రిమినల్ కేసులో ఏ విదమైన శిక్ష పొంది ఉండరాదు అన్నారు. ప్రభుత్వ శాఖల్లో న్యాయ నాణ్యత నియంత్రణ ప్రాథమిక విద్య సాంఘిక సంక్షేమం వెనుకబడిన తరగతులు సాంఘిక సంక్షేమ స్త్రీ మరియు శిశు సంక్షేమం గిరిజన సంక్షేమం మైనార్టీ సంక్షేమం ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ ఐటిఐ, పౌరసరఫరాల కార్పొరేషన్ మొదలగు వివిధ శాఖలలో పనిచేయుచున్న ఉద్యోగులతో రక్తసంబంధం లేదా బంధుత్వం కలిగిన వారు అనర్హులు అన్నారు. నిత్యవసర సరుకులు చట్టం 1955 తూనికలు కొలతలు చట్టం మార్కెటింగ్ చట్టం కార్మిక చట్టం ద్వారా శిక్షలు అనుభవించిన వారు పొందిన వారు అనర్హులు అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు రంగంలో పనిచేయుచున్న ఉద్యోగులు అనర్హులు అన్నారు. దరఖాస్తుతో పాటు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ధ్రువపత్రం కుల దృవీకరణ పత్రం వయసు తెలియజేయు ధ్రువపత్రం ఎస్ఎస్సి మార్కు లిస్టు లేదా సమానమైన అధికారి జారీ చేసిన జనన ధ్రువపత్రం చివరిగా చదివిన పాఠశాల ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ రైస్ కార్డు ఓటర్ గుర్తింపు కార్డులతో పాటు ప్రస్తుత కాలంలో తాసిల్దార్ వారి నుండి నివాస ధ్రువీకరణ పత్రం ఇంటి నెంబర్ తో సహా పొంది దరఖాస్తు తో జత చేయవలెను అన్నారు. రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తాసిల్దార్ గారిచే కానీ ఇతర గెజిటెడ్ అధికారి వారిచే గాని ధ్రువపరిచి జతకపరచవలను అన్నారు. నిరుద్యోగగా ఉన్నట్లు ఆర్థిక స్తోమత ఉన్నట్లు అఫిడవిట్ జతపరచవలను అన్నారు. జనవరి 8వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు సంబంధిత తాసిల్దారు వారి కార్యాలయం నందు కానీ లేదా సబ్ కలెక్టర్ వారి కార్యాలయం రాజమహేంద్రవరం నందు గాని నేరుగా దరఖాస్తును దాఖలు చేయలన్నారు. దరఖాస్తు దాఖలు చేసిన అభ్యర్థుల యొక్క అర్జీలను పరిశీలించిన మెదట అర్హులుగా గుర్తింపబడిన వారికి రాత పరీక్షకు ముందు హాల్ టికెట్లు ఇవ్వబడును అనర్హులుగా గుర్తింపబడిన వారు రాతపరీక్షకు అనుమతించబడరు మరియు వారికి హాల్ టికెట్లు జారీ చేయబడవు వారి యొక్క అర్జీ తిరస్కరించినట్లుగా భావించవలెను అన్నారు. ఈ నోటిఫికేషన్ మరియు రాత పరీక్షలను కొనసాగించుటకు లేదా రద్దు పరిచే అధికారం రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి కలవు అన్నారు.

## విజయవాడ హైందవ శంఖారావానికి తరలివెళ్లిన ప్రజలు




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** దేవాలయల ధర్మ పరిరక్షణ దేవాలయాల ఆస్తుల పరిరక్షణ, సనాతనధర్మ పరిరక్షణ కోసం విశ్వ హిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు విజయవాడ సమీపంలో కేసరపల్లిలో జరుగుతున్న హైందవ శంఖారావానికి గోదావరి విభాగం నుండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పరిధిలోని వాకలగరువు రావిచెట్లు సెంటర్ నుండి పలువురు సభకు తరలివెళ్లారు. రావులపాలెం మండలం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందినవారు ఈతకోట గ్రామంలోని కొత్త సెంటర్ నుండి ఈతకోట గ్రామానికి చెందిన అనేక మంది హైందవ శంఖారావానికి మద్దతుగా బస్సుల్లో సభకు బయులుదేరారు. జై శ్రీరామ్ నిదానాలతో హిందువుల ఐక్యత వర్ధిల్లాలి సనాతన ధర్మం వర్ధిల్లాలి అంటూ నిదానాలు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పన గణపతిరావు, గోనెమడతల కనకరాజు, గంద్రోతు వీరగోవిందరావు, పొనుగుపాటి శ్రీనివాస్, కాండ్రేగుల ప్రసాద్, నిట్టాల సాయిప్రసాద్, కాండ్రేగుల నాగరాజు, నేదునూరి మురళీకృష్ణ, కాండ్రేగుల నాగబాబు, నవుండ్రు నాగరాజు, కాజా శ్రీనాధ్, కంచుపల్లి మహేష్, కడలి ప్రసాద్, కోనసీమలోని ఆయా గ్రామల నుండి తరలివెళ్లారు.

## హైందవ శంఖారానికి 72 బస్సులు

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడ లో జరుగుతున్న హైందవ శంఖారావం కార్యక్రమానికి బయలుదేరిన తాడేపల్లిగూడెం హిందూ సంఘాలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. హైందవ శంఖారావం ఇంచార్జి బొగిరెడ్డి అధిలక్ష్మి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నుంచి 72 బస్సుల్లో తరలి వెళ్ళిన హిందూ సంఘాలు. బస్సులను జండాఊపి ప్రారంభించిన తాడేపల్లిగూడెం బిజెపి ఇంచార్జ్ ఈత కోట తాతాజీ. హిందువుల ఐక్యతకు పాటుపడవలసిన అవసరం ఉందని అందుకే ఈ హైందవ శంఖారావం కు ప్రతి హిందువు తరలి రావాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. రానున్న కాలంలో సైతం భారతదేశం హిందూ దేశం గానే చూడాలని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి రావాలని పలువురు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ,నరిశే సొమేశ్వరరావు, బాలకృష్ణ, కోట రాంబాబు హిందూ సంఘాల ముఖ్య నాయకులు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి తానేటి వనిత

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలో దొరసానిపాడు గ్రామంలో రాష్ట్ర మాజీ హోం మంత్రి వర్యులు గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జీ తానేటి వనితమ్మ దొరసానిపాడులో మండల మాజీ జడ్పిటిసి బుసనబోయిన సత్యనారాయణ తండ్రి బుసనబోయిన దండియ్య బుధవారం స్వర్గస్తులయ్యారు. విషయాన్ని తెలుసుకున్న ఆమె ఆదివారం ఉదయం దండియ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళిఅర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్టిఐ విభాగం ఉపాధ్యక్షుడిగా గుడివాడ గణేష్

మండవల్లి,మేజర్‌న్యూస్: రాష్ట్ర ఆర్‌టిఐ ఉపాధ్యక్షుడిగా గుడివాడ విజయ్ గణేష్ కుమార్ ను నియమిస్తూ నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షులు అందజేశారు. ఆదివారం గుంటూరులో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మధిరె రంగసాయిరెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని 8విభాగాల్లో రాష్ట్ర అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను నియమిం చారు. ఈ సందర్భంగా ఆర్‌టిఐ విభాగానికి సంబంధించి గుడివాడ గణేష్ ను నియమిస్తూ నియామక పత్రాలను ఆయన అందజేశారు. అలాగే ఆయా శాఖలకు సంబంధించి కార్యవర్గ సభ్యులను నియమించి పత్రాలను అందజేశారు. వీరి పదవి కాలం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని ఆయన ధ్రువీకరించారు. ప్రజా సంకల్ప వేదిక ఆర్గనైజేషన్ 205/2021న రిజిస్ట్రేషన్ కాబడిందని, అలాగే నీతి ఆయోగ్‌లో నమోదు కాబడిందని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రజాసంకల్ప వేదిక అందులోని విభాగాలు ఆయా ప్రాంతాలలో పనిచేస్తాయని సూచించారు.

## నేడు సెయింట్ జోసెఫ్ దంత కళాశాల 18వ స్నాతకోత్సవం

**పెదవేగి,మేజర్‌న్యూస్:** సెయింట్ జోసెఫ్ దంత కళాశాల బీడీఎస్ విద్యార్థులకు,ఎండిఎస్ పట్టబద్రులకు 18వ స్నాతకోత్సవాన్ని 6వ తేదీ సోమవారం సాయంత్రం ఏలూరు పీఠాధిపతి, విశాఖపట్నం అగ్ర పీఠాధిపతి పాలనాధికారి, కళాశాల ఛైర్మన్ మోస్ట్ రెవరెండ్ బిషప్ జయ రావు, పొలిమేర అధ్యక్షతన జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్,సెక్రెటరీ ఫాదర్ జి మోజెస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి రాధికా రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా తమిళ నాడు రాష్ట్రం నందు మైసూర్ ఆర్చ్ బిషప్ రెవరెండ్ డాక్టర్ జార్జ్ అంతోని స్వామి,అతిధిగా వికార్ జనరల్ ఫాదర్ పి బాల,ఛాన్సర్ బాబు జార్జి ప్రిన్సిపాల్ ఎన్ స్లీవరాజు పాల్గొంటారని తెలిపారు.

## బార్ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్ బాబు మృతి

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు బార్ అసోసియేషన్ సభ్యులు అర్జవారి గూడెం గ్రామస్తులు ప్రముఖ న్యాయ వాది గొటికల ప్రసాద్ బాబు ఆదివారం అర్ధరాత్రి ఏలూరు వైద్యశాలలో మృతి చెందారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమారులు న్యాయవాదులు.ఈదా వెంకటరత్నం న్యాయవాదులు కాలి నాగేశ్వర రావు కాళీ గంగరాజు పి.రాజారామ్ ఇతర న్యాయవాదులు పాస్టర్లు ఉపాధ్యాయులు స్నేహితులుసంతాపం తెలియజేశారు.

# కార్ల అందాన్ని పెంచే టర్టుల్ వాక్స్ ప్రొడక్ట్స్

**– ఘనంగా టర్టుల్ వాక్స్ కార్ డీటెయిలింగ్ స్టూడియో ప్రారంభోత్సవం**
**– పాల్గొన్న ఎమ్మెల్యే వనమాడి, రాష్ట్ర సివిల్ సప్లైయిస్ ఛైర్మన్ తోట సుధీర్, కుడా ఛైర్మన్ రామస్వామి**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసే కార్ల అందాన్ని మరింత పెంచేందుకు అమెరికాలో లీడింగ్ బ్రాండ్ టర్టుల్ వాక్స్ ప్రొడక్ట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని టర్టుల్ వాక్స్ నేషనల్ హెడ్ పైల సునీల్ కుమార్ పేర్కొన్నారు. కాకినాడ రామారావుపేటలో ముత్తా గోపాలకృష్ణ వారధి వద్ద కార్ ఎన్ షైన్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన టర్టుల్ వాక్స్ కార్ డీటెయిలింగ్ స్టూడియో ప్రారంబోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి సంస్థ కార్ ఎన్ షైన్ అధినేతలు నామన రమేష్, పైడా నిఖిల్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులకు ఘన స్వాగతం పలికారు. నామన రమేష్ అధ్యక్షత వహించగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు ముఖ్యఅతిధిగాను, రాష్ట్ర సివిల్ సప్లైయిస్ ఛైర్మన్ తోట సుధీర్ విశిష్ట అతిధిగాను కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి గౌరవ అతిధిగా పాల్గొన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు తోట సుధీర్, తుమ్మల బాబు, గ్రంధి బాబ్జీ, మల్లిపూడి వీరు, అతిధులు కలిసి బెలూన్లు గాలిలోకి విడిచిపెట్టి షోరూమ్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి టర్టుల్ వాక్స్ ప్రొడక్ట్స్ ద్వారా ఆధునీకరించిన కార్లను అతిధులకు చూపించారు. ఆర్.ఒ. కార్ వాష్ సర్వీరింగ్ విభాగాన్ని తోట సుధీర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించగా, కుడా ఛైర్మన్ తుమ్మల బాబు టర్టుల్ వాక్స్ ప్రోడక్ట్స్ విభాగాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, సివిల్ సప్లయిస్ స్టేట్ ఛైర్మన్ తోట సుదీర్, కుడా ఛైర్మన్ తుమ్మల బాబు, గ్రంధి బాబ్జీ, వైజాగ్ కార్ డెకార్స్ అధినేత వరబాబు పలువురు ప్రముఖ సంస్థల అధినేతలు నామన రమేష్, పైడా నిఖిల్ లను శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టర్టుల్ వాక్స్ నేషనల్ హెడ్ పైల సునీల్ కుమార్, సంస్థ అదినేత నామన రమేష్, పైడా నిఖిల్ మీడియాతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో మల్లిపూడి వీరు, బచ్చు శేఖర్, రోటరీ పాస్ట్ గవర్నర్ టిక్కు, డా. ఎస్.వి.ఎస్.రావు, బాబీ రోటరీయన్లు, నగర ప్రముఖులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా 'ఎకోశాక్' పూర్వ విద్యార్థుల సమ్మేళనం





కాకినాడ,మేజర్‌న్యూస్:జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఆదివారం ఇంజనీరింగ్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కాకినాడ(ఎకోశాక్)పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. అలూమ్ని ఆడిటోరియం నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరు కాగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాధ్‌లు విచ్చేశారు. యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ & అలూమ్ని రిలేషన్స్ సెల్ స్పెషల్ ఆఫీసర్ ప్రొ.ఎన్.మోహన్‌రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి ఇతోధికంగా సహకరించి మరింత అభివృద్ధి బాటలో పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. జెఎన్‌టియుకెలో చదువుకున్న ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చేలా అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులకు నిర్వహించిన ఆటలు, క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులను అందజేశారు. అనంతరం ఎకోశాక్-2025 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ముందుగా ఎకోశాక్ హైదరాబాద్ ఛాప్టర్ వారి సహకారంతో యూనివర్శిటీ పరిపాలనా భవనం వద్ద ఏర్పాటుచేసిన సరస్వతీ దేవి విగ్రహాన్ని అధికారులు మరియు పూర్వ విద్యార్థుల సమక్షంలో ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ గారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎకోశాక్ విశాఖపట్నం ఛాప్టర్, హైదరాబాద్ ఛాప్టర్ ప్రతినిధులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓషియన్ క్వీన్ శ్యామలకు హరియానా గవర్నర్ అభినందనలు



కాకినాడ, మేజర్ న్యూస్ : వారం రోజులపాటు దాదాపు 150 కిలో మీటర్లు విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు బంగాళాఖాతంలో ఈది ఘనతను సాధించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా సామర్లకోటకు చెంది ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్న గోలి శ్యామలని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ టెలిఫోన్ ద్వారా మాట్లాడి అభినందనలు తెలియజేసారు. విశాఖలో మొదలై కాకినాడ వరకు వారంపాటు ఈ దిన సాహస కృత్యాన్ని దత్తాత్రేయ ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా గోలి శ్యామల అన్ని వయసులవారికి ఆదర్శప్రాయంగా నిలిచారని దత్తాత్రేయ కొనియాడారు.సముద్రాలను ఈదడం హాబీ గా ప్రారంభమై . గతంలో రామసేతు సమీపంలో అలవోకగా ఈ సాహసాన్ని విజయవంతంగా పూర్తి చేసి, ఆ తరువాత శ్రీలంక, లక్షద్వీప్‌ల వద్దా తన ప్రతిభను ప్రదర్శించారని, సాహసకృత్యాలకి వయసుతో సంబంధం లేదని గోలి శ్యామల నిరూపించారని, భవిష్యత్‌లో వారు మరిన్ని సాహస యాత్రలు కొనసాగించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా దత్తాత్రేయ వారికి తెలిపారు.

## మలేరియాపై అవగాహన






**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళశాలలో ఆదివారం ప్రజలకు అవగాహన కలిగించేందుకు కళాశాల సమీపంలో గల మురికివాడలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు బ్లీచింగ్ చల్లారని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ కార్యాక్రమంలో భాగంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి.కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా. బి.యి.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ ఇప్పటికీ అనేక దేశాలలో చాలా ఎక్కువ మలేరియా కేసులు వస్తున్నాయని, దోమల వల్ల వచ్చే ప్రాణాంతక వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడమే దీని లక్ష్యం అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ మలేరియా వ్యాధి భారాన్ని తగ్గించడానికి జీవితాలను రక్షించడానికి ఆవిష్కరాలు ఉపయోగించుకోవాలని, నీరు నిల్వ ఉంచకుండా చూడాలని, ఎప్పుడూ దోమతెరలను ఉపయోగిస్తూ, ఇంటి చుట్టూ పురుగుల మందులు పిచాకారి చేస్తూ ఉండాలని, జ్వరం, వణుకు వస్తుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.నాగశ్రీకాంత్, కళాశాల ఎన్.ఎస్.ఎస్.కార్యనిర్వహధికారులు పి.సురేఖ, యమ్.శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, మరియు ఎన్.ఎస్.ఎస్. వాటంటీర్లు పాల్గొన్నారు.

## లక్ష్య విద్యార్థుల నృత్య ప్రదర్శన






**కాకినాడ,మేజర్‌న్యూస్ :** 'లక్ష్య ఇంటర్నేషనల్' యాజమాన్యం విద్యార్థులలోని సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసే విధంగా వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటుందని అందరికీ సుపరిచితమే. దీనిలో భాగంగా జనవరి 5వ తేదీన అనగా ఆదివారం నాడు లక్ష్యఇంటర్నేషనల్ స్కూలు విద్యార్థులు ఎస్ఆర్ఎంటి మాల్ నందు ఫ్లాష్‌మాబ్ పేరుతో నృత్య, సంగీత కార్యక్రమాలను నిర్వహించారు.లక్ష్య ఇంటర్నేషనల్ విద్యార్థినీ, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ నేపథ్యంతో, విచిత్ర వస్త్రధారణతో, చక్కని నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

విద్యార్థులు చేసిన నృత్య రూపకాలు ప్రేక్షకులకు కనువిందు చేశాయి. నేటి సమాజంలో ప్రధాన సమస్యలలో ఒకటైన గాలి కాలుష్యాన్ని తగ్గించాలని తెలియజేస్తూ అద్భుతమైన నృత్య ప్రదర్శనను ఇవ్వడం జరిగింది. ఆద్యంతం ఈ నృత్య ప్రదర్శనలు ఆహుతులకు ఆనందం కలిగించాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయిని వందనబోహ్రా మీడి యాతో మాట్లాడుతూ,విద్యార్థులకు చదువుతో పాటూ సామాజిక స్పృహ ఉండాలనే ఉద్దేశంతో, లక్ష్య ఇంటర్నేషనల్ స్కూలు ప్రత్యేకంగా ఇటువంటి జన సమ్మర్థం గల ప్రదేశాలలో ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను విద్యార్థులతో నిర్వహిస్తూ ఉంటామని తెలియజేశారు.